ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.02.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సూర్యాపేట జిల్లాలో చివరి ఎకరా వరకు సాగు నీరు అందించి సాగులోకి తెస్తామని పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

2. దేశంలో మొట్టమొదటి సారిగా చేపట్టిన జాతీయ కార్యక్రమం GI ON WHEELS ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ రోజు హైదరాబాద్ లోని మహాత్మ గాంధీ బస్ స్టేషన్ లో ప్రారంభించారు.

3. ఢిల్లీ మద్యం కేసులో కోర్ట్ తీర్పు నేపథ్యంలో తాను కడిగిన ముత్యంలాగా ఈ కేసు నుంచి బయటికి వచ్చినట్లు మాజీ ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

4. పేదలకు ప్రభుత్వ పాఠశాలలే దిక్కని, కష్టాలు తెలిసిన వారు రాజకీయాల్లోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

-----------------------------

**UTTAM**

సూర్యాపేట జిల్లాలో చివరి ఎకరా వరకు సాగు నీరు అందించి సాగులోకి తెస్తామని పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద 1642 కోట్ల రూపాయలతో 45 వేల ఎకరాలకు సాగునీరు అందించే మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచి కెనాల్ ఎత్తిపోతల పథకం పనులను మంత్రి పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

1642 కోట్ల తో చేపట్టిన మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచి కెనాల్ ద్వారా 3 మండలాల్లోని 23 గ్రామాలకు తాగునీటితో పాటు 45వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు.., ఇందుకోసం ఇప్పటికే 198 ఎకరాల భూసేకరణ చేసి, రైతులకు 53 కోట్లు చెల్లించమని, వచ్చే సెప్టెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందించడం జరుగుతుందని మంత్రి అన్నారు.

**PTC –NLG**

------------------------------

**GI ON WHEELS**

దేశంలో మొట్టమొదటి సారిగా చేపట్టిన జాతీయ కార్యక్రమం GI ON WHEELS ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఇథర సీనియర్ అధికారులతో కలిసి ఈ రోజు హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ లో ప్రారంభించారు. రాష్ట్ర సంస్కృతిక గుర్తింపు ప్రచారాన్ని బలోపేతం చేయడం ప్రజల్లో అవగాహన కల్పించడం జియోగ్రాఫికల్ ఇండికేషన్ జీఐ ట్యాగ్ ను కళారూపాలకు కల్పించడం ముఖ్య లక్ష్యం అని గవర్నర్ అన్నారు. సంస్కృతి పట్ల అవగాహన సుస్థిర అభివృద్ధికి చాలా ముఖ్యమని యువతలో సాంప్రదాయ కళల పట్ల ఆసక్తిని కలిగేందుకు స్పూర్తినిస్తుందని గవర్నర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వారసత్వంలో భాగమైన పోచంపల్లి ఇక్కత్, కరీంనగర్ వెండి జరి పని, నిర్మల్ చిత్ర కళారూపాలు లాంటి ఆరు రకాల కళారూపాలను రాష్ట్ర బస్సుల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను ఒక మొబైల్ గ్యాలరీగా మార్చడంలో చేపట్టిన ఈ కార్యక్రమం సాంప్రదాయ కళారూపాలకు విస్తృత ప్రచారం కల్పించడమే కాకుండా తెలంగాణ సుసంపన్న కళా వారసత్వాన్ని ప్రదర్శిస్తుందని అన్నారు.

**DESK**

------------------------

**KAVITHA**

ఢిల్లీ మద్యం కేసులో సిబిఐ దాఖలు చేసిన కేసును కొట్టివేస్తూ నిందితులు అందర్నీ నిర్దోషులుగా ప్రకటిస్తూ రౌస్ ఎవెన్యూ కోర్ట్ తీర్పు వెలువరించిన అనంతరం మాజీ ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ తాను కడిగిన ముత్యములాగా ఈ కేసు నుంచి తాను

ప్రకటించినట్లే విజయవంతంగా బయటికి వచ్చినట్లు తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తనని కేసులో ఇరికించినట్లు తాను ముందు నుంచి వాదిస్తున్నదే ఈరోజు నిజమైనదని ఆమె అన్నారు. ఇదిలా ఉండగా భారతీయ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారకరామారావు ఈ తీర్పుపై బలంగా స్పందించారు. ఢిల్లీలోని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి స్థానికంగా శాసనసభకు పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ ప్రతిష్టను దిగజార్చేందుకు మద్యం కుంభకోణం కేసును తెరమీదికి తెచ్చారని అన్నారు. అంతిమంగా కవితకు ఈ కేసులో న్యాయం జరిగిందని తమ పార్టీ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ నిజమే నిలిచిందని అన్నారు.

**DESK**

---------------------------

**INTERMEDIATE**

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఈ రోజు మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్-1 పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. 4 లక్షల 99 వేల 103 మంది విద్యార్థులు పరీక్ష కోసం నమోదు చేసుకోగా, 4 లక్షల 86 వేల 673 మంది విద్యార్థులు పరీక్ష రాయడంతో 97.50 శాతం హాజరు నమోదైంది. ఈ పరీక్షకు సెట్ –సి ప్రశ్నా పత్రం నిర్ధారించగా పరీక్ష సజావుగా సాగింది. ఖమ్మం, సూర్యాపేట పరీక్ష కేంద్రాల్లో మూడు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు హైదరాబాద్, నిజామాబాద్, నల్గొండలతో పాటు పలు జిల్లాల్లో ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలకులను నియమించింది. 12 వేల 430 మంది పరీక్షకు గైర్హాజరైనప్పటికి మొత్తం పరీక్ష నిర్వహణ సజావుగా కొనసాగింది.

**DESK**

-------------------------------

**SEETHAKKA**

శాఖ పరంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క మధురానగర్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కార్యాలయంలో జిల్లా స్థాయి సంక్షేమ అధికారులతో సమగ్ర సమీక్ష కార్యాక్రమాన్ని నిర్వహించారు. అంగన్ వాడి భవన నిర్మాణాలను

త్వరితగతిన పూర్తి చేయాలని, పిల్లలకు పౌష్ఠికాహారం అందించాలని, నాణ్యమైన ప్రీ స్కూల్ విద్య లాంటి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అమ్మమాట అంగన్ వాడి బాట కార్యక్రమం పిల్లల హాజరు శాతాన్ని గణనీయంగా పెంచిందని ఈ కార్యక్రమ నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. ములుగు జిల్లాలో విజయ పాలు సరఫరాతో సహా మూడు జిల్లాల్లో ఎదుగుతున్న ఆడ పిల్లల్లో రక్త హీనత నివారణ కోసం మిల్లెట్ చికీల సరఫరా లాంటి ప్రయోగాత్మక కార్యక్రమాల ప్రగతిని ప్రముఖంగా ప్రస్తావించారు.

**DESK**

**--------------------------------**

**ETALA**

మల్లాపూర్‌లో ఒక కోటి 8 లక్షల టెక్నిప్ ఎఫ్ఎంసీ, సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న పాఠశాలకు ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమి పూజ చేశారు. పేదలకు ప్రభుత్వ పాఠశాలలే దిక్కని, కష్టాలు తెలిసిన వారు రాజకీయాల్లోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సీఎస్ఆర్ నిబంధనలను తప్పనిసరి చేసిందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్వయం సమృద్ధి సాధించి, ప్రపంచ దేశాలతో పోటీపడుతోందని ఈటల రాజేందర్ ప్రశంసించారు.

**DESK**

**---------------------------**

**MEDAK**

ఎస్సీ ఎస్టీలపై తప్పుడు కేసులు నమోదు చేయడం తగదని ఎస్సీ, ఎస్టీల కేసులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పై అలసత్వం వద్దని సూచించారు.నర్సాపూర్ పెద్ద చింతకుంట గిరిజనులపై జరిగిన దాడి కేసు విచారణలో ఐవోలు మార్చాలని చైర్మన్ ఎస్పీని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనానికి మార్చి 26 వరకు స్థలానికి కేటాయించి భవన నిర్మాణం ప్రారంభించాలని ఆర్డీవోను ఆదేశించారు.

**PTC – MDK**

-------------------------

**TRAIN**

తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చి 21 నుంచి జూన్ 12వ తేదీ వరకు భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్ల ద్వారా దేశంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు పుణ్యక్షేత్రాలకు ప్యాకేజీ విధానంలో రైళ్ళను నడుపుతున్నామని ఐ ఆర్ సి టి సి అసిస్టెంట్ మేనేజర్ పి వి వెంకటేష్ తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా ఆరు ప్రత్యేక ప్యాకేజీలను భారత్ గౌరవ టూరిస్ట్ రైలు ద్వారా అందుబాటులోకి తెచ్చామని అన్నారు.. నల్లగొండ రైల్వే స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్య దక్షిణ జ్యోతిర్లింగ, , సప్త జ్యోతిర్లింగ దర్శనం యాత్ర, అయోధ్య కాశి బైద్యనాథ్ ధామ్ యాత్ర, హరిద్వార్ మాతో వైష్ణో దేవి రిషికేష్ యాత్ర, అరుణాచలం చిదంబరం దివ్య దక్షిణ యాత్ర, బైద్యనాథ్ అయోధ్యకాశి పుణ్యక్షేత్రం యాత్ర వంటివి ఏసీ, నాన్ ఏసీ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.. రైలులో వచ్చే యాత్రికులకు పూర్తి వసతి భోజనం ప్రయాణ ఖర్చులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పిస్తామని, పూర్తి వివరాల కోసం అవసరమైన వారు వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా కోరారు.

**బైట్ - ఐ ఆర్.సి.టి.సి అసిస్టెంట్ మేనేజర్**

**PTC –NLG**

--------------------------------

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపాల్టీని అన్ని అంగుల తో ఆదర్శ మున్సిపాల్టీ గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు... ఈ రోజు మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపల్ కార్యాలయం లో నూతన పాలకవర్గం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన మంత్రి మాట్లాడుతూ...

**బైట్...మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ - మంచిర్యాల**

-------------------------

**సీఎం కప్**

సీఎం కప్ 2026 రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈరోజు కలెక్టరేట్ లో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**పీటీసీ – పెద్దపల్లి**

**---------------------------**

**ముఖ్యమంత్రి**

సచివాలయంలో ఆరుగురు లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ADG ఇంటలీజెన్స్ విజయ్ కుమార్, SIB IG సుమతి ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు.

**డెస్క్**

---------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 27th FEB, 2026**
**MSV:HR (Released at 16:48)**
**PAGE NO: 01**

**EXICE CASE:** The Rouse Avenue Court has provided significant relief to former Delhi CM Arvind Kejriwal, Manish Sisodia, and BRS leader K. Kavitha by discharging them and 20 others, including auditor Buchibabu, from the Delhi excise policy case. The court slammed the CBI for a flawed investigation, noting that the agency failed to provide concrete evidence and relied on mere speculation to allege a conspiracy. Expressing strong disapproval, the court suggested that the conduct of the investigating officers themselves warrants an inquiry. It further demanded clarification regarding the CBI's previous claims that legal experts had supported their case. While this ruling clears all accused of the charges, the CBI is reportedly preparing to challenge the verdict in the Delhi High Court. NSD 10

**KEJRIWAL:** Reacting to the Rouse Avenue Cour verdict… Arvind Kejriwal addressed the media, stating that truth has finally triumphed and reaffirming his complete faith in the Indian judiciary. He characterized the entire case as a major political conspiracy intended to target his party by jailing five of its key leaders, including himself while he was a sitting Chief Minister. Overcome with emotion, he asserted that he is not corrupt and noted that the court's decision has now validated his innocence. During this poignant moment, Manish Sisodia was seen comforting the tearful AAP chief. NSD 8

**KAVITHA:** Following the Rouse Avenue Court's decision to dismiss the CBI's case and grant her a clean slate in the Delhi liquor policy matter, former MLC Kalvakuntla Kavitha expressed profound relief during her first media interaction. She asserted that the legal victory proves she has emerged like "polished pearl," validating her long-standing claim that the charges were entirely politically motivated. On the other hand, BRS Working President KTR reacted strongly to the verdict. He stated that the entire liquor scam case was an orchestrated plot used as a pretext to topple the Kejriwal government and politically damage the BRS during the recent Assembly and Parliament elections. He expressed immense satisfaction that justice has finally been served for Kavitha, noting that the truth has prevailed despite the extensive political repercussions his party faced. DESK 11



**INTERMEDIATE:** The Telangana Board of Intermediate Education successfully conducted the IPE March 2026 English Paper-I for first-year students today, February 27, 2026. Out of 4,99,103 registered candidates, 4,86,673 appeared for the exam, marking a high attendance rate of 97.50%. While the examination proceeded smoothly using Set C question papers, three malpractice cases were reported in Suryapet and Khammam. To ensure strict compliance and integrity, the Board deputed observers across several districts, including Hyderabad, Nizamabad, and Nalgonda, to oversee the centers. Despite 12,430 absences, the overall conduct of the examination remained organized and disciplined. DESK 9

**EATALA:** MP Eatala Rajender and MLA Bandari Laxma Reddy participated in the ground-breaking ceremony for a Mandal Parishad Primary School in Mallapur, being developed with 1.8 crore rupees in CSR funds from TechnipFMC. During the event, Rajender expressed his appreciation for the central government's regulations that mandate CSR spending on essential infrastructure, noting that quality education has become increasingly expensive and inaccessible. While acknowledging the rise of private institutions, he reminded the audience that government schools house highly qualified teachers and remain a lifeline for those truly in need. He praised Prime Minister Narendra Modi's leadership for elevating India’s global stature and achieving self-reliance. DESK 10

**ELECTIONS:** Chief Election Commissioner Gyanesh Kumar has asserted that assembly elections in Tamil Nadu will be setting a record much better than Bihar. In an interaction with media today in Chennai, the Chief Election Commissioner said that Tamil Nadu has shown the way in percentage of voting every time the state faced elections. Replying to a question, he said that online nomination facility is available through the election commission website. But as per law filing of nomination can be done physically. He said that extra effort will be taken to encourage young voters between the age group of 18 to 30 years to come in large numbers and participate in the festival of democracy. In another query, regarding the flow of money and the difficulties faced by small traders, he said that unaccounted large amount of money will be frozen and seized. He said that the number of female voters is higher than the male voters in Tamil Nadu. NSD 12



**VAISHNAW:** Electronics and IT Minister Ashwini Vaishnaw has said that trust factor in deploying AI is very important. Addressing Rising Bharat Summit organised by a media group in New Delhi this afternoon, Vaishnaw stressed on the need to take the AI transition seriously. He said, every action must be taken pro-actively. The Minister said, the Government is putting huge focus on providing the talent pipeline. He also said that, State Governments will also have to put in a lot of efforts in this regard. Vaishnaw said, keeping a eye on it, Government had launched the future

skill programme in partnership with the IT industry nearly four years ago. NSD 9

**SEETHAKKA:** Minister Seethakka conducted a comprehensive review meeting with District Welfare Officers at the Madhurnagar Women and Child Welfare office to streamline departmental initiatives. She directed officials to accelerate the construction of Anganwadi buildings and emphasized that providing nutritious food, quality pre-school education, and a positive environment is mandatory. Warning against any negligence, she noted that the "Amma Mata – Anganwadi Bata" program has significantly improved children's attendance. The Minister highlighted successful pilot projects, such as the daily supply of Vijaya milk in Mulugu and the distribution of millet chikkis in three districts to combat anemia in adolescent girls. DESK 10

**GI ON WHEELS:** In a pioneering national initiative, Telangana Governor Jishnu Dev Varma launched the "GI on Wheels" programme at Hyderabad's MGBS, joined by Minister Ponnam Prabhakar and senior officials. The Governor emphasized that this project aims to raise public awareness and strengthen the state's cultural identity by promoting Geographical Indication (GI) tagged art forms. He noted that cultural awareness is essential for sustainable development and hopes to inspire the youth toward traditional craftsmanship. In this initiative will showcase Telangana heritage, six iconic Telangana crafts—including Pochampally Ikat, Karimnagar Silver Filigree, and Nirmal Paintings—have been artistically displayed on state buses. By using public transport as a mobile gallery, the initiative ensures these traditional art forms gain widespread visibility across the state while celebrating Telangana's rich artistic legacy. DESK 12



**PM:** Prime Minister Narendra Modi has said that the country is riding on the Reform Express with Government simplifying processes, improved Ease of Doing Business and expanding Technology-Led Governance. He emphasised that the focus must not be limited to policy intent only but also on delivery excellence to maintain this momentum. Addressing a Post Budget Webinar on "Technology, Reforms and Finance for Viksit Bharat" today through video conferencing, Modi said, reforms should be evaluated not by announcements but by their impact on the ground. He emphasized

to increase transparency, speed and accountability through the extensive use of AI, blockchain and data analytics. The Prime Minister said, over the past decade, Government has placed a big focus on infrastructure. He said, Government made this decision thoughtfully, that India's development will happen only by preparing solid assets like Highways, Railways, Ports, Digital Network, Power Systems. NSD 12

**MEDAK:** State SC/ST Commission Chairman Bakki Venkataiah directed officials to prevent attacks on marginalized communities and warned against negligence in handling atrocity cases. During a review, he ordered the replacement of investigating officers in the Narsapur tribal attack case and instructed the RDO to begin construction of the Ambedkar Bhavan by March 26. He set a 45-day deadline to resolve pending land issues and sought a detailed report on facilities at the Mamathabad tribal ashram school. Emphasizing victim support, he warned that any delay in providing compensation or filing false cases would result in strict action. PTC/MNCL(BYTE) 9

**UTTAM:** Minister for Civil Supplies and Irrigation, Nalamada Uttam Kumar Reddy, affirmed the government's commitment to providing irrigation water to every last acre in Suryapet district. During a review of the 1,642 crore rupees Mahatma Gandhi Muktyala Branch Canal lift irrigation project at Patha Vellaturu, he stated that the initiative will supply drinking water to 23 villages and irrigate 45,000 acres across three mandals. He noted that 198 acres have already been acquired with ₹53 crore paid to farmers, and set a completion deadline for this September to ensure timely water delivery for the upcoming agricultural season. PTC/NLG 8



**TRAIN:** IRCTC Assistant Manager P. V. Venkatesh announced six special Bharat Gaurav Tourist Train packages starting from Hyderabad between March 21 and June 12 to cater to pilgrims and tourists in the Telugu states. During a press meet in Nalgonda, he detailed itineraries covering prominent sites like the Jyotirlingas, Ayodhya, Kashi, and Vaishno Devi. Both AC and non-AC options are available, inclusive of accommodation, meals, travel expenses, and insurance. Interested travelers can find further details on the official IRCTC tourism website or contact the provided helpline for bookings. PTC/ NLG (BYTE) 8

**HEADLINES**

1. The Congress government is committed to providing water to the last acre in Suryapet district, says Minister Uttam Kumar Reddy.
2. Governor Jishnu Dev Varma launches "GI on Wheels" to promote Telangana's cultural identity.
3. The Rouse Avenue Court dismisses the Delhi Liquor case; Kavitha says her stand has been validated.
4. India is riding the reform express, asserts PM Modi while addressing a post-budget webinar on "Technology, Reforms, and Finance for Viksit Bharat."

**ORDER**

UTTAM – GI ON WHEELS – EATALA – INTERMEDIATE – ELECTIONS

**ORDER**

SEETHAKKA – EXCISE CASE – KAVITHA – KEJRIWAL – PM – MEDAK – IRCTC- VAISHNAW – OTHER ITEMS IF ANY….